LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.nellore.com

# జమీన్ రైతు

Estd. 1989 Ph: 328760
VEDA VYASA
ENGLISH MEDIUM HIGH SCHOOL
Near R.T.C. Bus Stand, Aravinda Nagar, NELLORE-3
ఆం.ప్ర. ప్రభుత్వముచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ
COMPUTER EDUCATION
EDUCATION THROUGH AUDIO VISUAL AIDS
COMPULSARY LAB EXPERIMENTS
Celebrating 10 Years of Excellence
ADMISSIONS COMMENCED FROM L.K.G. TO CLASS X
HOSTEL - VAN FACILITY
A.P. BALAJI - Correspondent
BR Ads, Ph: 336614, 324851

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు | సంపుటి : 70 సంచిక : 20 | 21.5.1999 శుక్రవారం | 12 పేజీలు విడిప్రతి: రూ.2.00లు | జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# సోనియా అలకతో పట్టపగ్గాల్లేని చంద్రబాబు!

చంద్రబాబుకు సంతోషం పట్టరాకుండా వుంది. సోనియా గాంధీ మీద శరద్ పవార్ తిరుగుబాటు చేయడం తనకు అనుకోకుండా కలిసి వచ్చిన వరమని భావిస్తున్నారాయన. సోనియా విదేశీ వనిత అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకెళ్లడం



ద్వారా హిందూ ఓట్లను కాంగ్రెస్‌కు దూరం చేయాలని తలపోస్తున్నారాయన. అందుకు తగినట్లే ఆయన ఈనాడు దినపత్రికలో సోనియా విదేశీ అన్న విషయం ప్రతి రోజూ ఏదో ఒక రూపంలో వచ్చేట్లు ఏర్పాటు చేసుకున్నారు. ఇలాగా శరద్ పవార్ తిరుగుబాటు చేయడం, సోనియా గాంధీ అలక వహించి పార్టీ పదవులకు రాజీనామా చేయడం వంటి పరిణామాలతో ఈ సమస్య చంద్రబాబు కష్టపడకుండానే జనం నోళ్లలో నానడం మొదలు పెట్టింది. కాగల కార్యం గంధర్వులు చేసినట్లు కలిసి వచ్చింది ఆయనకు.

సోనియా, కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికలు జరిగివుంటే క్రిష్టియన్, ముస్లిం మైనార్టీ వర్గాలు ఏకోన్ముఖంగా కాంగ్రెస్‌తో వెళ్లిపోతాయని భయపడుతుండినారు. బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని సమర్థించడం వల్ల ఎన్‌టిఆర్ హయాం నుంచి తెలుగుదేశం పార్టీతో వుండిన మైనార్టీలు ఈసారి తమను వదలి వెళ్లిపోతారని సందేహిస్తుండినారాయన. మైనార్టీలకు దాదాపు 8శాతం ఓట్లు వున్నాయి. ఒకేసారి అన్ని ఓట్ల నష్టం జరిగితే పూడ్చుకోవడం చాలా కష్టం. రేపటి ఎన్నికలలో ఇది పెద్ద సమస్యగా

## విదేశీ నినాదాన్ని సజీవంగా ఉంచే యత్నం

భయపడుతుండినారాయన. కాని ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. సోనియా లేని కాంగ్రెస్ పార్టీని మైనార్టీలు తమ రక్షకురాలిగా చూడడం సాధ్యం కాకపోవచ్చు. కాంగ్రెస్‌లోని ఇతర నాయకుల పట్ల ప్రజలలో అంత విశ్వాసం లేదు. ఒక ఇందిరాగాంధీ కుటుంబం మాత్రమే ఆ ప్రజా విశ్వాసం పొందగల్గిందన్నది నిజం. ఈ విషయం చంద్రబాబుకు బాగా తెలుసు. అందువల్లే కాంగ్రెస్ పరిణామాలు ఆయనకు అంత సంతోషం కలిగిస్తున్నాయి.

కొత్త రాజకీయ వాతావరణంలో బిజెపితో పొత్తు పెట్టుకొని ఎన్నికలకు వెళ్తే, సుస్థిర కేంద్ర ప్రభుత్వ నినాదం ద్వారా లోక్‌సభ ఓట్లను కూడా తమ పార్టీ అడగగల్గుతుందని ఆయన సంతోషపడుతున్నారు. ఇప్పటి వరకు వివిధ పత్రికలు జరిపిన



సర్వేలు పార్లమెంటు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి నష్టం జరుగుతుందని ప్రకటించాయి. రెండు ఎన్నికలు ఒకేసారి జరిగే టప్పుడు ప్రజలు పార్లమెంట్ ఓటు కాంగ్రెస్‌కు, శాసనసభ ఓటు తెలుగుదేశానికి వేస్తారను

కొరవ 7వ పేజీలో

# రాష్ట్ర కాంగ్రెస్ సోనియా జపం

సోనియా గాంధీ పరిణామాలు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి ప్రభావం చూపలేదు. చిన్నా పెద్ద నాయకులందరూ ఒకే మాట, ఒకే బాణం అన్నట్లుగా సోనియాగాంధీకి తమ మద్దతు ప్రకటిస్తున్నారు. రాజశేఖరరెడ్డి, విజయభాస్కరరెడ్డి, జనార్దనరెడ్డిలు ముగ్గురూ సోనియాకు తమ సంఘీభావం ప్రకటించారు. ఒక్కనేత కూడా ఇతర అభిప్రాయాలు కలిగిలేదు. గతంలో ఇందిరాగాంధీ పార్టీని చీల్చినప్పుడు కూడా కాంగ్రెస్‌లో ఇంత ఏకీభావం లేదనడం నిజం. శరద్‌పవార్‌తో పలువురు రాష్ట్ర నాయకులకు స్నేహ సంబంధాలు వున్నప్పటికి, వాటి ప్రభావం కాంగ్రెస్‌పై పడలేదు. శరద్ పవార్ తమకు తెలుసునన్న మాట బయటకు చెప్పడానికి కూడా ఎవరూ సాహసించే పరిస్థితి లేదు. ఇందిరాగాంధీ కుటుంబానికి తప్ప మరే కాంగ్రెస్ నేతకు కూడా రాష్ట్ర ప్రజలతో అనుబంధం లేదు. శరద్‌పవార్, సంగ్మా, తారిఖ్ అన్వర్‌ల పేర్లు కూడా ప్రజలకు తెలియవనడం నిజం. ప్రజలకు తెలిసింది ఇప్పట్లో సోనియా గాంధీ ఒక్కటే.

## అందరిదీ ఒకే మాట ఒకే బాట

ఆ సోనియా గాంధీ లేనప్పుడు కాంగ్రెస్ పరిస్థితి ఏమిటి అన్నది ప్రశ్న. సోనియా నిష్క్రమణ ప్రభావం తెలుగుదేశం ఆశించినంత తీవ్రంగా వుండదని కాంగ్రెస్ కార్యకర్తల అభిప్రాయం. 1996, 1998 ఎన్నికల ఫలితాలు పరిశీలిస్తే ఈ విషయం అర్థమౌతుంది. 1996 ఎన్నికలలో పివి. నరసింహారావు పట్ల ప్రజలలో ఏ మాత్రం ఆసక్తి లేకున్నా, 22 లోక్‌సభ సీట్లు గెల్చుకొన్నారు. 1998 ఎన్నికలలో సీతారాం కేసరి వంటి బఫూన్ వున్నా, తెలుగుదేశం కంటె అధిక స్థానాలు వచ్చాయి. ఈ పరిస్థితులలో రేపటి ఎన్నికలలో సోనియా గాంధీ లేనంత మాత్రాన పార్టీకి జరిగే నష్టం వుండదని, సోనియా వలె బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో జనాన్ని ఆకర్షించగలిగిన నేతలు లేకపోయినా కాంగ్రెస్ ఓట్లలో చీలిక వుండదని వీరి అభిప్రాయం. పైగా బిజెపితో పొత్తు కల్గిన తెలుగు దేశం పార్టీని ఇటు మైనార్టీలు, అటు వామపక్షాలు ఆదరించే

కొరవ 7వ పేజీలో

FACTORY SECONDS
ఆంధ్రలోనే మొట్టమొదటిసారిగా WALKER JEANS కంపెనీ వారిచే ఫ్యాక్టరీ సెకండ్స్ సేల్
22-5-99 నుండి 31-5-99 వరకు మాత్రమే



50% డిస్కౌంట్




ఫ్యాషన్ క్లబ్
ఆర్.టి.సి. బస్‌స్టాండ్ దగ్గర, నెల్లూరు. ఫోన్ : 333604.
JEANS, COTTON TROUSERS, GABERDINE PANTS మరియు HENRY HILL SHIRTS.

KIDS GALAXY
MODERN SCHOOL
RECOGNISED BY THE GOVT. OF A.P.
SARASWATHI NAGAR, NELLORE - 524 002. Ph: 327788.
ADMISSIONS COMMENCED
PLAY CLASS TO TENTH CLASS
COMPUTERS, LABORATORY, LIBRARY, VIDEO, AUDIO, DANCE, KARATE, WATER PLAY, SKATING, DRAWING, PAINTING, ARTS & CRAFTS AND MORE AND MORE.....



NO DONATIONS NO RECOMMENDATIONS
MODERN SCHOOL IS A SCHOOL WITH A DIFFERENCE
Roopa Ads, Ph: 323485

# ఎస్.డి.ఓ.టి. బూతులంచాల కథ!

గూడూరుటౌన్‌లో కొత్తగా మంజూరైన పబ్లిక్ టెలిఫోన్ బూతులకు కనెక్షన్లు ఇచ్చేందుకు ఇక్కడ పనిచేసే ఎస్డీఓటి బహిరంగంగా లంచాలడుగుతున్న వైనమిది. టౌన్‌లో 72 పబ్లిక్ టెలిఫోన్ బూతులను, టెలికమ్యూనికేషన్ శాఖ వికలాంగులు, నిరుద్యోగులు, నిరుపేదలకు ఇటీవల మంజూరు చేసింది. టెలికాం నిబంధనల ప్రకారం మునిసిపాలిటీ నుంచి టెలిఫోను బూతు నిర్వాహకులు నో అబ్జక్షన్ సర్టిఫికెటు సమర్పిస్తే, వెంటనే కనెక్షన్ ఇచ్చేయ వచ్చు. ఈ విధంగా సర్టిఫికెట్లు సమర్పించిన ఒక్కొక్కరి నుంచి 2వేల రూపాయలను, ఎస్డీఓటి లంచ మడుగుతున్నారు. ఇవ్వకుంటే రకరకాల సాకులు చెప్పి కనెక్షన్లు ఇవ్వక ఇబ్బందులు పెడుతున్నారు. మాజీ ఎమ్పీ, నెల్లూరు టిడిఎంలు ఈ బూతులకు త్వరగా కనెక్షన్లు ఇవ్వమన్న ఉత్తరాలను చింపిబుట్టలో వేసిన ఎస్డీఓటి, తాను అభిమానించే ఒక మహిళ చేసిన రెకమెండేషన్ మేరకు గూడూరు చెరువు కట్టమీద ఒక బూతుకు కనెక్షన్ ఇవ్వడం వోశం. ఇంతగా దిగజారి పోవడం ఎస్డీఓటికి తగదు.

## జిల్లావార్తలు

### బిజెపి మండలనేత మరణం

మర్రిపాడు బిజెపి నాయకుడు ఎం. వెంకటేశ్వరరావు మరణించారు. ప్రధానమంత్రి వాజ్‌పేయి రాజమండ్రి సభకు వెళ్లిన వెంకటేశ్వరరావు అక్కడ గుండెపోటు రావడంతో ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థి దశలో ఎబివిపిలో, తర్వాత ఆర్ఎస్ఎస్ నాయకునిగా పనిచేసిన వెంకటేశ్వరరావు ఉదయగిరి నియోజక వర్గంలో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. ఏ ఆధారంలేని వెంకటేశ్వరరావు కుటుంబాన్ని రాష్ట్ర బిజెపి నాయకులు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

### విద్యానగర్ బాలభారతి ఘనత

విద్యానగర్‌లోని బాలభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ నుంచి ఏడవ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థులు నూటికి నూరు శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 23 మంది పరీక్షకు హాజరైతే వారంతా ఉత్తీర్ణులయ్యారు. ఎం.పి. హరీష్‌కుమార్, సహెచ్, కళ్యాణ్, అభిషేక్ 600 మార్కులకు గాను 451 మార్కులు తెచ్చుకున్నారు. తెలుగు మీడియంలో పరీక్షకు హాజరైన 33 మంది ఉత్తీర్ణులు కాగా, విద్యార్థిని కె.ఎన్. శ్రీహిత 520 మార్కులు తెచ్చుకొన్నట్లు హెడ్మాస్టర్ సుందరరామయ్య చెప్పారు.

### మహనాడులో అల్లూరు ప్రత్యేకత చాటాలి

ఈ నెల 28తేది హైదరాబాద్‌లో జరిగే మహానాడులో అల్లూరు నియోజక

కొరవ 12వ పేజీలో

# మరో దొంగల ముఠా ఆటకట్టు

## రాపూరు ఎస్ఐ ఘనత

ఎక్కడెక్కడో దాగిన దొంగలను పసికట్టి పట్టడంలో సిద్ధహస్తుడైన రాపూరు ఎస్ఐ, గుంటూరు రేంజ్ క్రైమ్ కంట్రోల్ స్క్వాడ్ ఇన్‌ఛార్జి ఆర్. నాగేశ్వరరావు మరో ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠాలోని సభ్యులంతా 20ఏళ్లలోపు వయస్సుగల యువకులే. ఈ యేడాది జనవరి 4తేది నెల్లూరు గిడ్డంగివీధిలోని సాయి కాంప్లెక్స్‌లో కె. సుధాకర్ ఆచారి అంగడిని మారు తాళాలతో తీసి 400 గ్రాముల బంగారును తస్కరించిన ఘనులు వీరు. ఈ బృందంలోని సయ్యద్ రబ్బాని, నూకల రమేష్, పెమ్మసాని వేణుగోపాల్, తేనేపల్లి బాబులను 17తేది ఆర్టీసి బస్టాండ్ వద్ద అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుంచి 32 సవర్ల బంగారు స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. వీరిలో సయ్యద్ రబ్బాని లోగడ కె. సుధాకర్ ఆచారి షాపులో పనిచేసే వాడు. కొంత బంగారు పోగొట్టాడని పనిలోంచి తీసి వేయడం వల్ల, కసితో ఈ పని చేసి జల్సా చేసినట్లు నాగేశ్వరరావు వివరించారు.



సంగం మండలం జంగాల కండ్రిగలో మూడేళ్లుగా పనిపూర్తికాని ఓవర్ హెడ్ ట్యాంక్

# మంచినీళ్లకు కాంట్రాక్టర్ 'సీలు'

సంగం మండలంలోని ఆదర్శ గ్రామం జంగాల కండ్రిగ ప్రజలు మంచి నీటికై అల్లాడుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అనుచరుడు ఓవర్‌హెడ్ ట్యాంకు కాంట్రాక్టర్ చంద్రశేఖరయ్య అసమర్థత వల్లే ఈ దుస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ట్యాంకు నిర్మాణానికి 1996 సంవత్సరం జూలై 21తేది ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. దీని నిర్మాణానికి 2లక్షలా 30వేల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ట్యాంకు కోసం పిల్లర్లు లేపి, గ్రామంలో పైపు లైను వేసి కాంట్రాక్టరు చేతులు దులుపుకున్నాడు. కొన్నాళ్లకు మరో 30 వేల రూపాయలు అదనంగా మంజూరు చేయించుకొని బిల్లులు చేసుకున్నాడే తప్ప పనిచేయించలేదు. ట్యాంకు నిర్మాణాన్ని పూర్తి చేసి, గ్రామం చివరన వున్న మంచినీటి బావికి మోటారు బిగిస్తే ఈ సమస్య పరిష్కారమవుతుంది. కాని అధికారుల అలసత్వం, రాజకీయ నాయకుల ప్రేక్షక పాత్ర మూలంగా ప్రజలు మూడేళ్లుగా మంచినీటి కోసం అల్లాడి పోతున్నారు. గత

కొరవ 12వ పేజీలో


## అశ్రుతర్పణం



మా అభివృద్ధికి కారకుడు, నిరాడంబరుడు, నిష్కళంకుడు

## శ్రీ దేవళ్ల రాధాకృష్ణారెడ్డి గారు

14.5.1999 తేది శుక్రవారం రాత్రి 11.45 గంటలకు స్వర్గస్థులైనారు.

వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

| | | |
|---|---|---|
| 26.5.1999 తేది | బుధవారం రాత్రి | నిలువు |
| 27.5.1999 తేది | గురువారం ఉదయం | ఎత్తురేవు |

బుచ్చిరెడ్డిపాళెం మండలం ఇసుకపాళెం గ్రామంలో జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

భార్యలు : **దేవళ్ళ అన్నపూర్ణమ్మ ... దేవళ్ళ వెంకటరమణమ్మ**

**కుమారులు ... కోడళ్ళు**

| | | |
|---|---|---|
| డాక్టర్ దేవళ్ళ శ్రీనివాసులురెడ్డి, MBBS., (Jamaica) | ... | అమృతవల్లి |
| దేవళ్ళ చంద్రశేఖర్‌రెడ్డి | ... | ఇంద్రసేన |
| దేవళ్ళ కమలాకర్‌రెడ్డి, B.Com., B.L., FCIS., | ... | విజయలక్ష్మి |
| డా॥ దేవళ్ళ సంపత్‌కుమార్‌రెడ్డి, MA.,LLB., (Hons), Ph.D.... | | సుధారాణి |
| దేవళ్ళ నిరంజన్‌కుమార్‌రెడ్డి, B.E., | ... | వసుధ |

**కుమార్తె ... అల్లుడు**

వల్లూరు లలిత ... డాక్టర్ వల్లూరు చంద్రశేఖర్‌రెడ్డి, M.D. (USA)

**మనుమలు:** వంశీకృష్ణ B.Arch (Jamaica), M.S. (USA), విష్ణుశంకర్ (B.E.), శ్రీహర్ష, ప్రతీక్, అభిషేక్

**మనుమరాండ్రు:** కవితాభాస్కర్, హరిచందన, శిల్ప, శ్వేత, సింధూసునీల్, సంధ్య, హరిత.

Registered : RN 1156/57

No. L / H / NL-18



# జిల్లావార్తలు

5వ పేజీ తరువాయి

వర్గానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేటట్లు ప్రజాలక సమస్యలను ఆ నియోజక వర్గ తెలుగు దేశం నాయకుడు ఆదాల ప్రభాకరరెడ్డి చెప్పారు. 17తేది అల్లూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో పని జరగడానికి కారణం తెలుగుదేశం పార్టీ అని ప్రజలు ఇప్పుడిప్పుడే గ్రహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఏపని కావాలన్నా ఎస్టిమేషన్లు తయారు చేసుకొని వస్తే తాను అధికారులతో మాట్లాడి వాటిని మంజూరు చేయిస్తానన్నారు. మండల తెలుగుదేశం నాయకుడు, అల్లూరు మాజీ సర్పంచ్ అశోకకుమారరెడ్డి మాట్లాడుతూ అల్లూరులో తెలుగు దేశం పార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. వక్ఫ్ బోర్డ్ ఏదుదల చేసిన మసీదుల మరమ్మత్తుల గ్రాంటు నుంచి అల్లూరు, ఇస్కపల్లి లక్ష్మీపాళెం మసీదులకు చెరి 25వేల రూపాయల చెక్కులను ఆదాల ప్రభాకరరెడ్డి ఈ వేదిక మీద అందించారు. అల్లూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షునిగా మేడా అశోక్ కుమారరెడ్డిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో పార్టీ అల్లూరు, బుచ్చి, బోగోలు, దగదర్తి మండల కన్వీనర్లు వీర రవిచంద్ర, గోవర్ధనరెడ్డి, మధు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎన్.ఎం ఆచూకి చెప్పండి

మర్రిపాడు మండలం డిసి పల్లెలో పనిచేసే ఎ.ఎన్.ఎం గత నెలరోజులుగా డ్యూటీకి హాజరు కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కేసులు తగిలితే మినహా ఆమె కంటికి కనపడటం లేదంటున్నారు. జీతంతో పాటు గీతం వచ్చే రోజుల్లోనే పని చేస్తే ఎలాగమ్మా?

## బస్సు ప్రమాదంలో గాయపడ్డ విలేఖరి

ముంబాయి జాతీయ రహదారిపై కోవూరు మండలం పోతిరెడ్డిపాళెం సమీపంలో గంగారం కాలువ వద్ద 10తేది రెండు ఆర్టీసి బస్సులు ఢీకొన్నాయి. నెల్లూరులో నిర్వహిస్తున్న సర్కస్‌ను చూసేందుకు కుటుంబ సమేతంగా వస్తుండిన సంగం ఆంధ్రజ్యోతి విలేఖరి వి. నరసింహాలు, ఆయన భార్య ధనమ్మ, పిల్లలు హరీష్, శ్రావ్యకు తీవ్రగాయాలయ్యాయి. బుచ్చిరెడ్డిపాళెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సన్నకారు కుటుంబానికి చెందిన ఈవిలేఖరిని ఏదైనా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి జిల్లా అధికారులు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

## జన్మభూమిలో మేల్కొన్న తూనికలు కొలతల శాఖ

చాలా రోజుల తర్వాత తూనికలు - కొలతల శాఖాధికారులు మేల్కొన్నారు. 10వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 1తేది నుంచి 5తేది వరకు వివిధ తనిఖీలు చేసి పలువురిపై 27 కేసులు నమోదు చేశారు. నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్‌లో 5 కేసులు, మాంసం, చేపల మార్కెట్‌లో 11కేసులు మాత్రమే దొరికాయట. వచ్చే ముందు చెప్పి వెళితే అంతే కదా మరి? జన్మభూమి కార్యక్రమంలో మినహా మరో సమయంలో తనిఖీలు చేసే తీరిక తూనికలు కొలతల శాఖాధికారులకు లేనట్లుంది? అంత బిజీగా చేస్తున్న పను లేమిటో?

## విరోచనాలతో పైపు లైనుకు విముక్తి

నీటి సరఫరా చేసే పైపులైనులో ఏర్పడ్డ లీకేజి వల్ల కలుషిత నీరుతాగి గూడూరు మండలం చెన్నూరు గ్రామస్తులకు ఇటీవల విరోచనాలతో అస్వస్థులయ్యారు. దీంతో గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి ఇక్కడ యుద్ధప్రాతిపదికన కొత్త పైపు లైనును వేసేందుకు 3 1/2 లక్షల రూపాయలు మంజూరు చేశారు. పంచాయతీ రాజ్‌శాఖాధికారులు ఛాలెంజ్‌గా తీసుకొని వారం రోజుల్లో కొత్త పైపు లైను పని పూర్తి చేశారు. తమ విరోచనాల వల్ల గ్రామంలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా వున్న సమస్య పరిష్కారమైనందుకు గ్రామస్తులు నీరసపడినా, సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వరిగొండ ఆసుపత్రి గుమస్తా జబర్దస్తీ!

తోటపల్లి గూడూరు మండలం వరిగొండ ప్రాథమిక వైద్యశాలలోని జూనియర్ గుమస్తా జబర్దస్తీ ప్రదర్శిస్తూ ఇక్కడ పనిచేసే సిబ్బందిని ఇబ్బందులు పాలుచేస్తున్నట్లు తెలిసింది. గుమస్తా వుద్యోగస్తుల సర్వీసు రిజిష్టరును దాచిపెట్టి, ఇంక్రిమెంట్లు ఇతర విషయాల్లో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు గుంజుతున్నాడని గొడవగా వుంది. వైద్యశాలలో ఇద్దరు డాక్టర్లున్నా వారికి సిబ్బందిపై అదుపు లేదు. మందులు కూడా గోల్మాల్ అవుతున్నాయన్న పుకారు షికారు చేస్తున్నాది. ఆరోగ్య కమిటీ సభ్యులకు సమావేశమయ్యే తీరిక లేదు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి గారు మీరైనా ఒకసారి తీరిక చేసుకొని ఈ వైద్యశాలను సందర్శించి పరిస్థితిని చక్క దిద్దండి.



ఈనెల 10 తేది హైదరాబాద్, శ్రీనగర్‌కాలనీలో కావలి వాస్తవ్యుడు డాక్టర్ కేతిరెడ్డి బాలురామ్ రెడ్డి పంటివైద్యశాల Tooth Placeను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యుడు పి. ప్రభాకర్ రెడ్డి

## సినిమా

9వ పేజీ తరువాయి

మేనల్లుడు అయిన సుమంత్‌ను హీరోగా పరిచయం చేయాలనే తలంపు అక్కినేని కుటుంబానికి వచ్చినప్పుడు దర్శకుడుగా వారి మదిలో మెదిలింది రామ్‌గోపాల్‌వర్మ. ఎందుకంటే 'శివ'తో నాగార్జున ఇమేజ్‌ని మార్చింది ఆయనే కాబట్టి తన అద్భుతమైన టేకింగ్‌తో అక్కినేని కుటుంబం నుంచి వస్తున్న మరో వారసుణ్ణి హీరోగా నిలబెడతాడని వర్మపై అక్కినేని కుటుంబం, ఆ కుటుంబ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు. కాని ఆ ఆశలు అడియాశలయ్యాయి. విడుదలైన 'ప్రేమకథ' చిత్రం ద్వారా సుమంత్ నటుడిగా ప్రూవ్ చేసుకున్నప్పటికి కథాపరమైన లోపం, పూర్ టేకింగ్ వల్ల బాక్సాఫీసు వద్ద బోల్తాపడింది. దీనికి కారకుడుగా ప్రతి ఒక్కరూ వల్లిస్తున్న పేరు రాంగోపాల్‌వర్మ. ఎంతో నమ్మకంతో నాగార్జున తనపై పెట్టిన బాధ్యతను నిర్వర్తించలేక పోయాడాయన. ఈ చిత్రం ఆడియో క్యాసెట్ ఫంక్షన్‌లో తనను దర్శకుడిగా ఎంపిక చేసుకొని నాగార్జునా పెద్ద సాహసం చేశాడని వర్మ చేసిన వ్యాఖ్య ఈ రోజు అక్షరాల నిజమైంది.

**జమీన్‌రైతు చందా**

సంవత్సర చందా రూ.100లు
విడిప్రతి రూ.2.00లు





జననం 5.2.1931

మరణం 26.5.1998

# శ్రద్ధాంజలి

మేమంటే ఎంతో అభిమానం, ఆదరణ చూపించి
నిరంతరం మా హృదయాలలో నిలిచిపోయిన మహనీయురాలు
ఇలలో మా ఉనికికి కారకురాలు, మా అమ్మ

## శ్రీమతి మాగుంట కౌసల్యమ్మ గారి

**ప్రథమ వర్థంతి**

26.5.1999 తేది బుధవారం నెల్లూరులో జరుగుతుంది.

ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని
ప్రార్థిస్తూ, వారికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

-- మాగుంట సుధాకర రెడ్డి
మాగుంట శ్రీనివాసులు రెడ్డి
మాగుంట విజయ రెడ్డి
తదితర కుటుంబసభ్యులు


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press, Ph: 327354. Offset Printing at Aruna Graphics, Nellore